


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 451 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 20 జూన్ 2025 | వెల : 4/-


# కలహాల కమలం?



- ముందుకు సాగని కార్యాచరణ
- అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా?
- కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు..
- కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా?
- అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా?

హైదరాబాద్

తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా? కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు.. కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా? అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా? అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో చూద్దాం. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఒక ప్రజా ప్రతినిధి. పులిని చూసి ఇంకేదో వాత పెట్టుకున్నట్టు ఉంది ప్రస్తుత బీజేపీ వ్యవహారం.. బీజేపీ భరోసా పేరుతో ప్రజలకు అండగా నిలవాలని.. ప్రజల నుంచి వారి సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడం మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజు ఒక ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించడం ప్రారంభించారు. దీనికి తగ్గట్టుగానే ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఉదయనీ 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పార్టీ కార్యాలయంలో - మిగతా3లో



## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ

- కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం
- నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది.

# బనకచర్లను అడ్డుకోండి

- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి
- తొలి నుంచి కూడా గోదావరి – బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తూ వస్తోంది
- బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ

ఢిల్లీ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై ఫిర్యాదు చేయనున్నారు. బనకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా కట్టడి చేయాలని అని కోరనున్నారు. గోదావరి – బనకచర్ల లింకు ప్రాజెక్టుకు సంబంధించిన ఫీజుబులిటీ రిపోర్టును తక్షణమే తిరస్కరించాల్సిందిగా కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ సీఎం, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ అధికారులు, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా - మిగతా3లో



## నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డికి బాధ్యతలేదు

- తెలంగాణకు ద్రోహం చేస్తోన్న రేవంత్‌రెడ్డిని ఏం చేసినా తప్పు లేదు
- తెలంగాణకు నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమే
- రేవంత్‌రెడ్డి లెక్క తాము అడ్డదారిలో రాలేదు.. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్లం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ద్రోహం చేస్తోన్న రేవంత్‌రెడ్డిని ఏం చేసినా తప్పు లేదని అన్నారు. తెలంగాణకు నీళ్ల - మిగతా3లో



## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు
- మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు
- మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం.




## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజ్' మాత్రమే.. 'హక్కు' కాదు

- ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ వీసాను రద్దు చేసే అవకాశం
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.
- స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు అనర్హులవుతారు

## రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకరించింది



- రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి
- రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కులగణన చేసింది
- మంత్రి పొన్నం ప్రభాకర్



## ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!

- త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది
- ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు
- ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం?

## సాగు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా

- ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతుభరోసా నిధులు జమ
- రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్

అన్నదాతల ఖాతాల్లో రైతుభరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇవాళ ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతుభరోసా నిధులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు ఇవాళ జమ చేసినట్లు చెప్పారు. తొమ్మిది రోజుల్లో అర్హులైన రైతులందరికీ రైతుభరోసా వేసే లక్ష్యంతో నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 62 లక్షల 47వేల మంది రైతులకు ఒక కోటి 6 లక్షల ఎకరాలకు - మిగతా3లో

# ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ వన్ ఇయర్




**ముంబై :** భారత ప్రభుత్వం ఫాస్టాగ్ ఇయర్ పాస్ అనే కొత్త విధానం తీసుకొచ్చింది. రూ. 3,000పెట్టి ఈ పాస్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నేషనల్ హైవేలపై ఉన్న రద్దీని తగ్గించేందుకు ఈ విధానం తీసుకొచ్చినట్టు కేంద్రం చెబుతోంది. అంతే కాకుండా ఒకేసారి ఏడాదికి పాస్ తీసుకుంటే వాహనదారుడికి కూడా లాభం ఉంటుందని పేర్కొంటోంది. ఈ కొత్త విధానం 15 ఆగస్టు 2025 నుంచి అమల్లోకి రానుంది. ఫాస్టాగ్ ఇయర్ పాస్ అనేది ప్రైవేట్ వాహనాల కోసం రూపొందించిన విధానం. జాతీయ రహదారులపై ఉన్న టోల్‌గేట్‌ల వద్ద ఉన్న రద్దీ, ఇతర సమస్యలు తగ్గించేందుకు రూపొందించిన ప్రక్రియ. ఒకసారి రూ. 3,000తో రీఛార్జ్ చేస్తే ఒక సంవత్సరం పాటు వాడుకోవచ్చు. లేదా 200 సార్లు ప్రయాణాల చేసేందుకు కూడా వాడుకోవచ్చు. ఏది ముందు అవుతుందో దాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఈ ఇయర్ పాస్ తీసుకోవడంతో రోజు వారి పాస్ చెల్లింపులు పూర్తిగా తగ్గిపపోతాయి. అలాంటి వాహనాల కోసం ప్రత్యేకంగా రూట్ క్లియరెన్స్ ఉంటుంది. ఎలాంటి రద్దీ లేకుండా టోల్ స్టేషన్‌ల వద్ద ట్రాఫిక్‌లో ఇరుక్కోకుండా వెళ్లిపోవచ్చు. రహదారిపై రాకపోకలు సులభతరం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్టు రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ ప్రక్రియతో జాతీయ రహదారులపై ప్రయాణం మరింత వేగవంతా సులభతరం అవుతుదని అభిప్రాయపడ్డారు. ఫాస్టాగ్ ఇయర్ పాస్ 15 ఆగస్టు 2025 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తుంది. రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా , రోడ్డు రవాణా అండ్ రహదారుల శాఖ అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా ఈ వార్షిక పాస్ కొనుగోలు చేయవచ్చు. ఈ పాస్‌ను కొనేందుకు మీకు ఫాస్టాగ్ ఖాతా, వెహికల్ రిజిస్ట్రేషన్ నెంబర్, ఆన్‌లైన్ వెరిఫికేషన్ అవసరం అవుతాయి. కొనుగోలు ప్రక్రియ చాలా సులభంగా ఉంటుంది. యాప్‌లో లేదా వెబ్‌సైట్‌లో ఒకసారి లాగిన్ అయిన తర్వాత వాహనానికి సంబంధించిన వివరాలు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. తర్వాత రూ. 3,000 చెల్లించాలి. ఆ తర్వాత మీ ఫాస్టాగ్‌కు ఈ పాస్ అటాచ్ అవుతుంది. ఈ పాస్ ఒక సంవత్సరం మాత్రమే పని చేస్తుంది. లేదా 200 ట్రిప్‌లు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఈ రెండింటిలో ఏది ముందు అయితే దాన్నే పరిగణలోకి తీసుకుంటారు. ఒక ట్రిప్ అంటే ఒక టోల్ గేట్‌ను దాటడాన్ని ట్రిప్ అంటారు. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లే మార్గంలో చాలా టోల్ గేట్‌లు ఉంటాయి. అందులో ఒక్కో టోల్‌గేట్ ప్రవేశం నుంచి ఎగ్జిట్ వరకు ఒకే ప్రయాణంగా లెక్కిస్తారు. అంటే ఎన్ని టోల్‌గేట్‌లు దాటితే అన్ని ట్రిప్‌లగా గుర్తిస్తారు. ఇలా 200 ప్రయాణాలు పూర్తైన తర్వాత మళ్లీ రూ. 3,000 చెల్లించి రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్ జాతీయ రహదారుల మీద మాత్రమే పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు లేదా స్థానిక టోల్ గేట్‌ల వద్ద పని చేయదు. అక్కడ కచ్చితం గా టోల్ రుసుములు చెల్లించాలి. ఇది కార్లు, జీపులు, వ్యాన్ లు వంటి వ్యక్తిగత అవసరాల కోసం నిర్దేశించిన వాహనాలకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఈ పాస్ మాల్స్, విమానాశ్ర యాలు, లేదా పార్కింగ్ స్థలాల్లో పనిచేయదు. హైదరాబాద్ అవుటర్ రింగ్‌రోడ్డుపై కూడా టోల్ స్టేషన్‌లు ఉన్నాయి. అక్కడ మాత్రం ఈ ఇయర్ టోల్ పాస్ పని చేయదు. అక్కడ మీరు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేసుకోవాల్సి ఉంటుంది. రోజూ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఎక్కువ ఉపయోగపడుతుంది. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, వైజాగ్, విజయవాడ వంటి పెద్ద నగరాల మధ్య ఎక్కువ సార్లు తిరిగే వాళ్లకు యూజ్ అవుతుంది.

# ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!



మీరు ఐటీ ఉద్యోగులా?. అయితే మీ నెత్తిన మరో గుదిబండ పడబోతోంది!. త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు పడబోతోంది. ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందంటూ దక్కన్ హెరాల్డ్ ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. ప్రస్తుతం కర్నాటకలో సెక్షన్7,కర్ణాటక షాప్స్, కమిర్షియల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ 1961 ప్రకారం.. 9 పని గంటలు కొనసాగుతున్నాయి. పండగలు, పబ్బాలు వంటి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కనీసం సంవత్సరంలో ఏదైనా మూడు నెలల్లో ఉద్యోగులతో అదనంగా 10 గంటలు పనిచేయించుకోవచ్చు. ఈ పనిగంటలు 50 గంటలు మించకూడదు. కానీ కర్ణాటక ప్రభుత్వం తాజాగా కొత్త పనిగంటల ప్రతిపాదనలు తెరపైకి తెరపైకి తెచ్చినట్లు దక్కన్ హెరాల్డ్ హైలెట్ చేసింది. ఉద్యోగులు ఇకపై 10 పని గంటలు, అదనంగా 12 గంటలు పనిచేయించుకుంటే ఎలా ఉంటుందా? అనే దిశగా ప్రభుత్వం కార్మికశాఖ, ఐటీ రంగ నిపుణులతో చర్చలు జరుపుతోంది. ఫలితంగా ప్రత్యేక సందర్భాలలో అదనంగా చేసే పనిగంటలు 50 నుంచి ఏకంగా 140 గంటలు చేరుకోనున్నాయి.

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. పనిగంటల్ని పెంచి ఉద్యోగుల హక్కుల కాలరాజేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నాయి. పనిగంటలు పెంచడం వల్ల ఉద్యోగులు తమ హక్కులపై ప్రతికూల ప్రభావంతో పాటు పర్సనల్ లైఫ్, ఫ్రొఫెషనల్ లైఫ్‌కు విఘాతం కలుగుతోందని అంటున్నారు. కర్ణాటకతో పాటు ఏపీలో కూటమి ప్రభుత్వంపై సైతం పనిగంటల్ని పెంచే ప్రతిపాదనలు తెరపైకి తెచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో వ్యాపారాన్ని సులభతరం చేయడంతో పాటు ఇన్వెస్టర్లను ఆకట్టుకునేలా తొమ్మిది పనిగంటల్ని పది పనిగంటలు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఉద్యోగులకు, సంస్థలకు లబ్ధి చేకూరేలా కార్మిక చట్టాల్ని మార్చే యోచనలో ఉందని డక్కెన్ హెరాల్డ్ తన కథనంలో ప్రస్తావించింది. అంతేకాదు పనిగంటలు పెంచి పనిచేసే ప్రాంతాల్లో రాత్రి వేళ పనిదినాల్లో మహిళలకు వెసులు బాటు కల్పించడంతో పాటు రవాణ, భద్రత, సెక్యూరిటీ, లైటింగ్ మెరుగుపరుచుకునే దిశగా చర్యలు తీసుకోనుందని వెల్లడించింది. పని గంటలను పొడిగించాలనే ప్రభుత్వ ప్రణాళికను కర్ణాటకలోని అనేక కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. బుధవారం, రాష్ట్ర కార్మిక శాఖ పరిశ్రమ, కార్మిక సంఘాల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని నిర్వహించి చట్టానికి సాధ్యమయ్యే సవరణపై చర్చించింది. కర్ణాటక రాష్ట్ర ఐటీ/ఐటీఈఎస్ ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) సమావేశంలో పాల్గొని ఈ ఆలోచనను స్పష్టంగా వ్యతిరేకించింది. కేఐటీయూ ఈ ప్రతిపాదనను బానిసత్వంగా అభివర్ణించింది. కార్మికుల ఆరోగ్యం, పని-జీవిత సమతుల్యత, ఉద్యోగ భద్రతకు హాని కలిగిస్తుందని పేర్కొంది. పనిగంటల విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనల్ని టెక్నాలజీ రంగ ఉద్యోగులు వ్యతిరేకించాలని, వారికి అండగా నిలవాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది. పనిగంటలు పెరిగితే భారీ ఎత్తున ఉద్యోగుల తొలగింపులు.. ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కదలని 'ఇరాన్ నీడలు'.. ఒంటరిగా టెహ్రాన్



**ఇంటర్నెట్‌డెస్క్:** పశ్చిమాసియా రణరంగంలా మారింది. ఇజ్రాయెల్- ఇరాన్ పరస్పరం బాంబుల మోత మోగిస్తున్నాయి. ఇప్పటికే ఇరుదేశాల్లోని కీలక ప్రాంతాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు తమతో అణుకార్యక్రమానికి ఒప్పందం కుదుర్చుకోవడం లేదన్న గుర్రుతో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇరాన్‌పై కత్తులు నూరుతోంది. అదును చూసి దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ఇరాన్ రాజకీయ నాయకత్వ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. ఇంత జరుగుతున్నా.. ఇన్నాళ్లూ ఇరాన్ పాలు పోసి పెంచిన హమాస్ హెజ్‌బొల్లా హూతీలు లాంటి ముసుగు సంస్థల జాడ ఏమాత్రం కనిపించడం లేదు. పెద్దన్నకు ఆపదొస్తే.. తమ్ముళ్లంతా ఎటు వెళ్లినట్లు? పశ్చిమాసియాలో ఓ బలమైన శక్తిగా ఎదిగిన ఇరాన్.. అనధికారిక సైన్యాన్ని పెద్ద ఎత్తున సమకూర్చుకుంది. పాలస్తీనాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్‌లో కొన్ని ముసుగు సంస్థలను (ప్రాక్సీ దళాలు) ఏర్పాటు చేసి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా వాటి అభివృద్ధికి దోహదపడింది. నేరుగా తాను యుద్ధరంగంలోకి దిగకుండా.. శత్రుదేశాలపై వీరిని ఉసిగొల్పేది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధం మొదలైంది. ఆ ఉగ్ర సంస్థకు సాయం చేసేందుకు హెజ్‌బొల్లా ముందుకురావడంతో ఆ యుద్ధం బీరుట్ వరకు ఎగబాకింది. ఇజ్రాయెల్ ప్రతాపానికి హమాస్, హెజ్‌బొల్లాలోని అగ్రనాయకత్వం తుడిచిపెట్టుకుపోయాయి. ఆయా వర్గాల్లో అంతర్గత కుమ్ములాటలు కూడా మొదలైనట్లు తెలుస్తోంది. వారిని ఏకతాటి మీదకు తీసుకురావాల్సిన ఇరాన్‌లో ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరించడంతో 'ఇరాన్' ఒంటరి పోరాటం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### చతికిల పడిన నమ్మినబంటు

హెజ్‌బొల్లా.. లెబనాన్‌లో అత్యంత శక్తివంతమైన షియా పారామిలటరీ గ్రూప్. ఇరాన్‌కు నమ్మిన బంటు. గతంలో ఇజ్రాయెల్ హమాస్‌పై దాడికి దిగిన సమయంలో.. 'పెద్దన్న' ఆదేశాలతో లెబనాన్ సరిహద్దులోని ఇజ్రాయెల్ ప్రాంతాలపై క్షిపణి దాడులకు దిగింది. అలాంటిది.. ఇరాన్‌కే ఆపద ముంచుకొస్తున్న సమయంలో మాత్రం స్తబ్దుగా వ్యవహరిస్తోంది. అయితే, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే హెజ్‌బొల్లా తీవ్రంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. అగ్రనేత హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టింది. ఆ తర్వాత దాని పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. నాయకత్వ లేమితోపాటు, శక్తి సామర్థ్యాలపై నమ్మకం సన్నగిల్లినట్లు అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. అంతేకాకుండా ప్రస్తుత అగ్రనేత నయీమ్ ఖాసిమ్ ఇరాన్‌కు అనుకూలంగా వ్యవహరించడం లేదన్న వాదనలు కూడా ఉన్నాయి. ఈ తరుణంలో మరోసారి యుద్ధ రంగంలోకి దిగేందుకు హెజ్‌బొల్లా వెనకడుగు వేస్తోంది.

### హమాస్..శిథిలం

పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్.. గాజాలో స్వయం ప్రకటిత రారాజుగా వర్ధిల్లింది. అయితే, రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌తో ప్రారంభమైన యుద్ధం తర్వాత దాదాపు నామరూపాల్లేకుండా పోయింది. అగ్రనేతలు హనియే, సిన్వర్‌లను ఇజ్రాయెల్ సైన్యం ఐడీఎఫ్ మట్టుబెట్టింది. అంతేకాకుండా టెల్అవీవ్ బాంబు దాడులతో గాజా ప్రాంతం శిథిలమైంది. సంక్షోభ పరిస్థితుల్లో హమాస్‌ను ముందుండి నడిపించాల్సిన నేత ఖలీద్ ఖతార్‌కు పారిపోయాడు. దీంతో నాయకత్వ లేమితో హమాస్ ఇబ్బందులు పడుతోంది. ఈ క్రమంలో ఇరాన్‌కు మద్దతిచ్చేందుకు ఆ గ్రూప్ క్షేత్రస్థాయి నాయకులు ఎంతవరకు సిద్ధంగా ఉన్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

### మిలీషియాల పరిస్థితి అంతే..

ఇరాన్‌తో పొత్తుపెట్టుకున్న ఇరాక్‌లోని షియా మిలీషియాలు (ఖతాయిబ్ హెజ్‌బొల్లా) అక్కడి అమెరికా దళాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, ఇరాన్ ప్రయోజనాలను కాపాడేవారు. కానీ, ప్రస్తుతం అమెరికా నేరుగా ఇరాన్‌పైనే దాడులకు సిద్ధమవుతున్న తరుణంలో ఇకపై ఇరాక్‌లోని షియా మిలిషియాలు కూడా వెనక్కి తగ్గే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ తొలిసారిగా జనవరిలో దాడులకు తెగబడింది. అప్పట్లో షియా మిలీషియా గ్రూప్ కేవలం దాడులను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించింది. కానీ, ఇరాన్‌కు అండగా ఉంటున్నట్లు మాత్రం చెప్పలేదు. మరోవైపు అటు ఇరాన్, ఇటు అమెరికాతో మంచి సంబంధాలున్న ఇరాక్ ప్రధాని మహ్మద్ అల్ సుడానీ కూడా మిలీషియా కమాండర్లను సంఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. దీంతో వారు కూడా ఇరాన్‌కు మద్దతుగా నిలిచే పరిస్థితులు కనిపించడం లేదు.

### కాస్త దగ్గరగా ఉన్నది హూతీలే!

ఇరాన్ పెంచి పోషించిన ముసుగు సంస్థల్లో ప్రస్తుతం ఆ దేశానికి కాస్తో కూస్తో మద్దతుగా నిలుస్తున్నవారు హూతీలే. ఇజ్రాయెల్‌పై క్షిపణులు ప్రయోగించారు. అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నప్పటికీ.. వారు కూడా ఆత్మరక్షణలో పడ్డారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో హూతీలకు చెందిన పలు క్షిపణులను అమెరికా నేల కూల్చింది. దీంతో వారికి కూడా భయం పట్టుకుంది. ఇరాన్‌కు మద్దతిస్తున్నటు చెబుతున్నారనే తప్ప..పూర్తి స్థాయిలో ముందుకు రావడం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో.. ఇజ్రాయెల్, అమెరికాల దూకుడును ఒంటరిగా మారిన ఇరాన్ ఎంతవరకు నిలువరిస్తుందో చూడాలి.

## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ



**న్యూఢిల్లీ:** ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. 15 రోజుల్లోగానే ఈ కార్డులు సంబంధిత ఓటర్లకు చేరేలా చర్యలు తీసుకోనున్నట్లు బుధవారం వెల్లడించింది. ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం పడుతోంది. ఇప్పుడు ఈ సమయం సగానికి తగ్గిపోనుంది. ఇందుకోసం నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది. కొత్తగా ఓటర్‌గా పేరు నమోదు చేసుకున్న తర్వాత లేదా ప్రస్తుతం ఉన్న కార్డులో మార్పులు చేర్పులు చేసుకున్న తర్వాత 15 రోజుల్లోగా నూతన ఫొటో గుర్తింపు కార్డు ఓటర్లకు అందనుంది.

ఓటరు గుర్తింపు కార్డు కోసం ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి.

1. ముందుగా voters.eci.gov.in వైబ్‌సైట్ ఓపెన్ చేయాలి.
2. న్యూ రిజిస్ట్రేషన్ ఫర్ జనరల్ ఎలక్టర్స్‌లో 'ఫిల్ ఫామ్ 6'పై క్లిక్ చేయండి.
3. ఫిల్ ఫామ్ 6పై క్లిక్ చేయగానే లాగిన్ అడుగుతుంది.
4. కొత్త యూజర్లు మొబైల్ నంబర్, ఇమెయిల్ ID, క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాలి.
5. తర్వాత మీ మొబైల్‌కు ఓటీపీ వస్తుంది.
6. మీ పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి OTPని నమోదు చేయండి.
7. ఇప్పుడు ఫిల్ ఫామ్ 6పై క్లిక్ చేస్తే.. లింక్ ఓపెన్ అవుతుంది.
8. ఫామ్ 6లో మీ రాష్ట్రం, జిల్లా, నియోజవర్గం వివరాలు నమోదు చేయాలి.
9. మీ పూర్తి పేరు వివరాలతో పాటు పాస్‌పోర్ట్ ఫొటో అప్‌లోడ్ చేయాలి.
10. ఫోన్, ఆధార్ నంబరు, జెండర్, పెట్టినతేదీ, చిరునామాలతో పాటు సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేయాలి.

ఈ వివరాలు అన్ని నమోదు చేసిన తర్వాత దరఖాస్తును ప్రివ్యూలో చూసుకుసుకోవాలి. అన్ని వివరాలు కరెక్టుగా ఉన్నాయని భావిస్తే సబ్మిట్ చేయాలి. 15 రోజుల్లోగానే ఎలక్టర్ ఫొటో ఐడెంటిటీ కార్డు మీరు పొందుతారు.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి



**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. "ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## ఇజ్రాయెల్ నుంచి భారత పౌరుల తరలింపు కోసం.. ఆపరేషన్ సింధు

**న్యూఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరాన్ నుంచి విద్యార్థులు, పౌరులను సురక్షితంగా భారత్ తరలించింది. అలాగే 'ఆపరేషన్ సింధు' కింద ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలించేందుకు భారత్ సిద్ధమైంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ఈ విషయాన్ని గురువారం ప్రకటించింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు స్వదేశానికి తిరిగి రావాలనుకుంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సహాయం అందిస్తుందని తెలిపింది. కాగా, ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 'భారతీయులను తరలించడానికి టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు చేస్తున్నది. మరోవైపు ఏవైనా సందేహాలు ఉంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24/7 కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజీ' మాత్రమే.. 'హక్కు' కాదు

ఇంటర్నెట్ డెస్క్: వీసా అనేది ఓ ప్రివిలేజీ మాత్రమేనని, అది హక్కు కాదని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మరోసారి పేర్కొంది. వీసా జారీ చేసిన తర్వాత కూడా స్క్రీనింగ్ ఉంటుందని తెలిపింది. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే అధికారులు ఆ వీసాను రద్దు చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. అంతేకాకుండా స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు అనర్హులవుతారని ఉద్ఘాటించింది. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ణశీఉుశ్రీ౦ ౦తీబఎజూ%) ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్రమ వలసదారుల అరెస్టులకు నిరసనగా లాస్ ఏంజెలెస్‌లో మొదలైన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. అవి దేశమంతటా వ్యాపించాయి. అయినప్పటికీ సోదాలను ఆపేదిలేదని ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అక్రమ వలసదారులను అరెస్టుచేసి స్వదేశాలకు తిప్పి పంపుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తాజా ప్రకటన చేసింది. గడిచిన నెల వ్యవధిలో మూడుసార్లు ఇటువంటి ప్రకటన చేయడం గమనార్హం. అయితే, చట్టబద్ధంగా అమెరికాకు వచ్చే వారికి ఎప్పుడూ ఆహ్వానం ఉంటుందని పేర్కొన్న యూఎస్ ఎంబసీ.. అక్రమ ప్రవేశం, వీసా దుర్వినియోగానికి పాల్పడితే మాత్రం సహించేది లేదని స్పష్టం చేసింది. మరోవైపు ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను అమెరికా మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ (%వాశీషఉుశ్రీ వీవఎఖు ఎవ్‌ఱఅస్త్ర%) చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది.

# బనకచర్లను అడ్డుకోండి

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్–1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం–2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ–1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ–1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు



మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం–బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి–నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

### మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేప్టటే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు–రంగారెడ్డి, సమ్మక్క–సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# కలహాల కమలం?

-మొదటిపేజీ తరువాయి

రోజుకొక ప్రజా ప్రతినిధి అందుబాటులో ఉంటున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది. కానీ బీజేపీ తల పెట్టిన ఈ కార్యక్రమంపై ఇప్పుడు అనేక విమర్శలు వస్తున్నాయట. గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఓ మంత్రి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మంత్రులతో ముఖాముఖి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ప్రజా సమస్యలను తీర్చేందుకు వారంలో ఓ మంత్రి గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాదు తాజా ప్రజాప్రతినిధులతో పాటు, పార్టీ కీలక ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు పూలే భవన్ వేదికగా వారంలో రెండు రోజులు అంటే.. మంగళవారం, శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు బీజేపీపై వస్తున్న విమర్శలు ఏంటంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని.. బీజేపీ కాపీ చేస్తోందని విమర్శిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ. అంతేకాదు బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ మొదలైందట. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు బీజేపీ పార్టీ ఆఫీస్ మెట్లు ఎక్కడం లేదనే టాక్ వినిపిస్తోంది. రోజుకొక ప్రతినిధి పార్టీ కార్యాలయానికి చేస్తూ వెళ్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో చెప్పలేని పరిస్థితుల్లో నాయకత్వం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయట. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రైతులు, కార్మికులు, వివిధ వర్గాల నుంచి వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ బుకాయింపులు తప్పితే బీజేపీ చేపట్టిన భరోసాలో ప్రజలు, ప్రజా సమస్యలపై ఫిర్యాదులు లేవనే కామెంట్లు ఇటు పొలిటికల్ సర్కిల్లో.. అటు కాంగ్రెస్ సర్కిల్లో వినిపిస్తున్నాయట. రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్‌మెంట్ అంశాలే ఎక్కువనే చర్చ. బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించింది రెండు వారాలు గడుస్తోంది. ఇందులో ప్రజా సమస్యలు కాకుండా రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్ మెంట్ అంశాలే ఎక్కువగా వస్తున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు గత బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలు మినహాయిస్తే? ప్రజా పాలనపై బీజేపీ తలపెట్టిన భరోసా కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాకపోవడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారిందట. కాంగ్రెస్ పాలనపై పొద్దున లేస్తే దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్న బీజేపీ నేతలకు ప్రజా పాలనపై క్లారిటీ వచ్చిందనే విమర్శలు కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్నాయి. ముగియనున్న జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ గడువు. త్వరలోనే స్థానిక సంస్థల



ఎన్నికలు రాబోతున్నాయి. అంతేకాదు 9 నెలల్లో జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ గడువు కూడా ముగియనుండటంతో బీజేపీ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలో వారిని, కార్పొరేటర్లు లేని చోట డివిజన్ స్థాయి నాయకులు కాస్త ముందు నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ ఆదేశించినట్లు కాషాయ శ్రేణులు చెబుతున్నాయి. అందుకే కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని చూస్తోంది. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో 40కి పైగా సీట్లు సాధించిన బీజేపీ, మజ్లిస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే హైదరాబాద్ ప్రజలను అకట్టుకునేందుకు జీహెచ్‌ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసి, హైదరాబాద్‌లో ఎంఐఎంను టార్గెట్ చేస్తూ హిందుత్వ ఎజెండాను సమర్థంగా వినిపించిందని, భవిష్యత్తులో తమకు కావలసిన మైలేజీని పెంచుకుందంటున్నారు. నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలే మైనస్. తెలంగాణలో సంస్థాగతంగాపార్టీ బలోపేతమే లక్ష్యంగా కాషాయ పార్టీ అడుగులు వేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌ను కంటిన్యూ చేయాలనే ఆలోచనలో అధిష్టాన పెద్దలు ప్రణాళికలకు పదును పెడుతున్నారంట. కానీ రాష్ట్ర నేతల వ్యవహారం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుండటంతో అధిష్టానం తలలు పట్టుకుంటుందంటున్నారు. పార్టీలో ఉన్న నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు పార్టీ ఎదుగుదలకు మైనస్ అవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. వీటన్నింటిని కవర్ చేస్తూ కొత్త కొత్త కార్యక్రమాలను డిజైన్ చేస్తోంది కమలం పార్టీ. 11 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ భావిస్తోంది. వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడంతో పాటు ఈ 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేటాయించిన నిధులు వంటి వివరాలను ప్రజలకు వివరించేందుకు కాషాయ దళం సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాలపై చర్చలు. వికసిత్ భారత్ లక్ష్యానికి 11 ఏండ్లు అంటూ ప్రజల్లో మమేకం అయ్యేందుకు కసరత్తులు చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. మరోవైపు తెలంగాణలో 8 ఎంపీ, 8 ఎమ్మెల్యేలు, 3 ఎమ్మెల్సీ లను కైవసం చేసుకున్న కాషాయా పార్టీ పూర్తి స్థాయిలో రాబోయే సమరానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటుంది. గెలిచిన వారంతా కూడా తమ తమ అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంట్ లకు తీసుకొచ్చిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టిసారిస్తున్నారు. అందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నా నిధులు, సంక్షేమ పథకాలపై మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకెళ్లి పార్టీకి మైలేజ్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రతి గ్రామానికి ఏమిచ్చాం? ఎంత మేరకు నిధులు కేటాయించామనే వివరాలు వారికి వివరించేలా బీజేపీ ప్రణాళికలు చేపడుతోందనీ పార్టీ వర్గాలు చెప్పుకొస్తున్నాయి. మొత్తానికి ఇటు తెలంగాణలో బీజేపీ భరోసా, అటు 11 ఏళ్ల మోడీ పాలనా భరోసా రాష్ట్ర బీజేపీకి ఏ విధంగా సహకరిస్తాయి అనేది చూడాలి.

## సాగు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

రూ.6,404 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పారు.

## నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డికి బాధ్యతలేదు..

-మొదటిపేజీ తరువాయి

విషయంలో రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమేనని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి లెక్క తాము అడ్డదారిలో రాలేదు.. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్లమని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ఏపీ బనకచర్ల ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. అఖిలపక్షా ఎంపీల సమావేశం పెట్టింది బనకచర్లను ఆపటానికా, కట్టుకోమని చెప్పటానికా అని ప్రశ్నించారు. గురువారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి మిగిలిన నీటిని ఆంధ్రప్రదేశ్ తీసుకెళ్లమని చెప్పటానికి రేవంత్‌రెడ్డి ఎవరని మాజీ మంత్రి హరీష్‌రావు నిలదీశారు. గోదావరి, కృష్ణా నీళ్లను ఏపీ వాడుకోమని ఎలా చెబుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి దాసోహం అయ్యారని విమర్శించారు. నల్లమల ఏ జిల్లాల్లో ఉందో కూడా రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. గోదావరి, కృష్ణా బేసిన్‌ల మీద బేసిక్ నాలెడ్జ్ కూడా రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో స్కూల్ పిల్లాడిని అడిగినా చెబుతాడని.. ఈ మాత్రం కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. బనకచర్ల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్‌రెడ్డి అధికారులను అడగటం సిగ్గుచేటని అన్నారు. రేవంత్‌రెడ్డి తేలికగా అబద్ధాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఉద్యమం చేయలేదు కాబట్టే.. రేవంత్‌రెడ్డికి నీటి విలువ తెలియదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ఆరుమంత్రి పదవులకు రాజీనామా చేసిన చరిత్ర తమదని ఉద్ఘాటించారు. జగన్‌తో కేసీఆర్ మాట్లాడిన మాటలను రేవంత్‌రెడ్డి వక్రీకరించారని మండిపడ్డారు. నదీ మార్గం నుంచే నీళ్లు తేవాలని జగన్‌తో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు మేలు జరిగేలా మాట్లాడుకోవాలని మాత్రమే గతంలో కేసీఆర్ అన్నారని తెలిపారు. ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడేలా ప్రణాళికలను రచించుకోవాలని మాత్రమే జగన్‌తో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీల్లో తెలంగాణకు 1950 టీఎంసీలు కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని అన్నారు. సముద్రంలో కలిసే నీటిని ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలని కేసీఆర్ ఎక్కడ చెప్పలేదని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. తెలంగాణ అంగీకారం లేకుండా నీటిని తీసుకెళ్తామంటే తాము ఒప్పుకోమని కేసీఆర్ స్పష్టం చేశారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. వైఎస్ పెట్టిన జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని రేవంత్‌రెడ్డి గతంలో అనలేదా అని ప్రశ్నించారు. 19నెలల్లో ఒక్క ప్రాజెక్ట్ కూడా రేవంత్‌రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆరోపించారు. రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్నాయని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వైఫల్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కుప్పకూలిందని ఆక్షేపించారు. తెలంగాణ హక్కుల కోసం చిత్తశుద్ధితో పోరాడితే రేవంత్ ప్రభుత్వానికి సహకరిస్తామని..లేకపోతే రైతుల పక్షాన సుప్రీంకోర్టుకు వెళ్తామని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకరించింది



**హైదరాబాద్:** రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకరించి గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీభవన్‌లో వేడుకలు నిర్వహించారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ అనిల్‌కుమార్‌తో కలిసి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కులగణన చేసిందని పొన్నం అన్నారు. అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బలహీనవర్గాలకు చెందిన మంత్రిగా పొన్నం, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్, దళిత మంత్రిగా తాను నిదర్శనమన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా సామాన్య కార్యకర్త నుంచి మంత్రినయ్యానని చెప్పారు. మంత్రిగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలకు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు.

## నటి రమ్యశ్రీపై దాడి

**హైదరాబాద్ :** టాలీవుడ్ నటి రమ్యశ్రీ, ఆమె సోదరుడిపై హైదరాబాదులో దాడి జరిగింది. సంధ్యా కన్వెన్షన్ పక్కన ఉన్న ఎఫ్సీఐ కాలనీ లేఔట్ కు సంబంధించి హైడ్రా మార్కింగ్ చేయడం వావాదానికి దారితీసింది. హైడ్రా అ ధికారులు మార్కింగ్ చేస్తుండగా వీడియో తీసిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంతపై దాడి జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారిని అనుకుని ఉన్న ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో సంధ్య కన్వెన్షన్ ఆక్రమణలను హైడ్రా అధికారులు నెల రోజుల కిందట తొలగించారు. పర్మిషన్ లేకుండా నిర్మించిన ఒక మినీ హాల్ రెండు షెడ్లు, కొన్ని గదులను హైడ్రా కూల్చివేసింది. అయితే సంధ్య కన్వెన్షన్ ఓనర్ శ్రీధర్ రావు ఎఫ్ సి ఐ లేఔట్ లో రోడ్లు పార్కుల ఆనవాళ్లు లేకుండా చేశారని ప్లాట్ యజమానులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్లాట్ యజమానుల వినతి మేరకు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు, హైడ్రా అధికారులు మంగళవారం నాడు ఎఫ్‌సీఐ లేఔట్లలో రహదారుల గుర్తింపు పనులు చేపట్టారు. లైన్లు మార్కింగ్ చేస్తుండగా లేఔట్‌లో ఓ ప్లాట్ యజమాని అయిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంత్‌తో కలిసి తమ ఫోన్లో వీడియో తీశారు. అనంతరం మధ్యాహ్నం లంచ్‌కు వెళ్తున్న సమయంలో రమ్యశ్రీ, ఆమె సోదరుడ్ని కొందరు అడ్డుకున్నారు. వీడియోలు ఎందుకు తీశారంటూ వారి వద్ద ఉన్న ఫోన్ లాక్కునేందుకు చూడగా, అడ్డుకున్న ప్రశాంత్‌ను నిందితులు కొట్టారు. ఏ తప్పు లేకున్నా తమపై దాడి చేసిన సంధ్య కన్వెన్షన్ యజమాని శ్రీధర్‌రావు అనుచరులపై చర్యలు తీసుకోవాలి గచ్చిబౌలి పోలీసులకు నటి రమ్యశ్రీ ఫిర్యాదు చేశారు. వీరి మధ్య గొడవపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పోలీసులు బందోబస్తు నడుమ అధికారులు లేఔట్ రోడ్ల మార్కింగ్ చేశారని, అధికారుల సమక్షంలో గొడవ జరగలేదని తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు








**రాజేంద్రనగర్,జూన్19(సూర్యరేఖ)** కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ నిరంతరం ప్రజా సేవకు అంకితమై పని చేసే గొప్ప నాయకుడని అలాంటి మహనీయుడు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్లు నాగేందర్ రెడ్డి అన్నారు.అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొంది ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ...రాహుల్ గాంధీ ప్రజా సేవకు అంకితమై పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.మహేష్ అత్తాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,కాంగ్రెస్



సీనియర్ నాయకుడు ఎస్.రవీందర్ కుమార్ భాస్కర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మంగళారం గోవర్ధన్ రెడ్డి,రవీందర్ గౌడ్ అత్తాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సులిగే మహేందర్, కృష్ణమూర్తి సూరి భీమ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పేదలు తీవ్రంగా నష్టపోయారు

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జూన్19(సూర్యరేఖ)**కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనలో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని వారికి అండగా నిలబడకుండా పేదల జీవనోపాధిని దెబ్బ తీయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.విద్యార్థులు,నిరుపేదలు అప్పు చేసి ఏ పని లేక చిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న తరుణంలో మున్సిపల్ అధికారులు తోడేళ్లలాగా జెసిబిలు పోలీసుల బందోబస్తుతో కూల్చివేయడం ఏంటని ప్రశ్నించారు. మహిపిల్ హోటల్,ఇండియన్ బేకరీ,చోటే బాయ్ బోడే బాయ్,ఇలాంటి స్థానిక ప్రజా ప్రతినిధుల కమర్షియల్ బిల్డింగ్లు కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా నిరుపేదల వ్యాపారాలపై మున్సిపల్ అధికారుల దౌర్జన్యం ఏంటని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు.మెహఫిల్ హోటల్, ఇండియన్ బేకరీ,దుర్గానగర్ చౌరస్తా,గణేష్ నగర్ చౌరస్తా,యూటర్న్ వద్ద,స్థానిక ప్రజా ప్రతినిధుల ఇండ్ల ముందు ప్రతిరోజు రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు ఆపినప్పుడు అధికారులకు,ట్రాఫిక్ సిబ్బందికి కనిపించడం లేదా స్థానిక నాయకులు కొంతమంది కక్కుర్తి పడి సాయిబాబానగర్ నుంచి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు రెండు దిక్కుల రోడ్డును ఆక్రమించి ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందికరంగా దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు.ప్రజలు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని,అదే రహదారిలో ప్రతిరోజు ఉదయాన్నే రోడ్డుకు అడ్డంగా భారీ వాహనాలు నిలిపి నడుచుకుంటూ బడికి వెళ్లే స్కూల్ పిల్లలకు,స్కూల్ బస్సులకు స్కూల్ వ్యాన్లకు చాలా



ఇబ్బందికరంగా మారిందని గుర్తు చేశారు.ఇవన్నీ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా వదిలేశారాని అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు,మున్సిపల్ అధికారులు కల్పించుకొని ఆ రహదారిని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షులు అక్యం రాఘవేందర్ యాదవ్ మైసిరెడ్డి,లక్ష్మి రాజ్,చికెన్ రాజు,శ్రీకాంత్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరైన కాంగ్రెస్ నేతలు

**వాంగ్మూలాన్ని ఇచ్చిన అబ్దుల్ అజీజ్,ఎండి ముజాహిద్ లు**

**మంచిర్యాల,జూన్19(సూర్యరేఖ)** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్(ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణకు రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,తవక్కల్ విద్య సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్,మందమర్రి పట్టణానికి చెందిన నాయకులు ఎండి ముజాహిద్ లు సాక్ష్యులుగా తమ వాంగ్మూలాన్ని సిట్ అధికారులకు అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ పిఎస్ లోని సీట్ కార్యాలయంలో నిర్వహించిన విచారణకు వారు హాజరై,సాక్షులుగా తమ వాంగ్మూలాన్ని వినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ హయాంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రజాప్రతినిధులమైన మా ఫోన్ లను ట్యాపింగ్ చేశారని ఆరోపించారు.దీంతో తాము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని వివరించారు. చెన్నూరు ఎమ్మెల్యేగా గడ్డం వివేక్ వెంకటస్వామికి మద్దతు తెలిపినందుకు తమపై ఫోన్ టాపింగ్ పాల్పడినట్లు వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలను వద్దనుకొని విద్యావంతుడు సౌమ్యుడైన గడ్డం వివేక్ వెంకటస్వామికి మద్దతు ఇచ్చినందుకు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు.తమ ఫోన్ టాపింగ్ చేయడంతో పాటు ఆనాడు పోలీసులతో తమను బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు.తమ ఫోన్ టాపింగ్ గురైందని సిట్ అధికారులు తమకు తెలిపే వరకు తమకు తెలియలేదని విస్మయం వ్యక్తం చేశారు. స్టేట్ హోం సెక్రెటరీ నుండి తీసుకున్న అనుమతికి మించి సుమారు ఆరు నెలల పాటు తమ ఫోన్లను ట్యాప్ చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫోన్ ట్యాపింగ్ వల్ల తమకు రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను భంగం కలిగించారని పేర్కొన్నారు.ఆ సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి మద్దతు ఇవ్వడంతో రాజకీయాలు తప్పుకోవాలని బెదిరింపులకు ప్రయత్నించారని చట్ట విరుద్ధంగా తమ ఫోన్ టాపింగ్ చేశారని ఆరోపించారు.అదేవిధంగా తమను అనేక రకాల ఇబ్బందులకు,అవమానాలకు గురి చేశారన్నారు. తమ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించి,ఫోన్



టాపింగ్ పాల్పడిన అప్పటి అధికారులపై,గత ప్రభుత్వ నాయకులను చట్టపరంగా శిక్షించాలని సిట్ అధికారులను కోరారు.

## భారతదేశ ఆశాకిరణం..రాహుల్ గాంధీ

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మి**



**రాజేంద్రనగర్,జూన్19 (సూర్యరేఖ)** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను మైలార్ దేవుపల్లి లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మి ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా సదాలక్ష్మి మాట్లాడుతూ...రాహుల్ గాంధీ దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రామాయంపేట,జూన్19(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో గురువారం అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకులు,లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56 వ జన్మదిన వేడుకలు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని,దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు.త్యాగధనుల కుటుంబం నుండి వచ్చిన ఆశా కిరణమని పేర్కొన్నారు.భారత దేశ ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారని గొప్ప నాయకుడని పేర్కొన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు పనిచేయడమే మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ అయనకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు సుప్రభాత రావు,రమేష్ రెడ్డి,సరాపు యాదగిరి,దాకి స్వామి యుగంధర్ రావు,చిలుక గంగాధర్, దేవుని జయరాజ్ సుందర్ సింగ్ అల్లాడి వెంకటేష్,పోచమ్మల అశ్విని శ్రీనివాస్,బోర్ర అనిల్ కుమార్,బొట్ల బాబు,బైరం శంకర్,ఎర్రం సత్యం,నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం..



**రామాయంపేట,జూన్19(సూర్య రేఖ)** రామాయంపేట మండలం రాయాలపూర్ గ్రామంలో ఉన్న రైతు వేదికలో గురువారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ..రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రజలు సానుకూలంగా స్పందించి వారి భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో తమకు అందజేశారని తెలిపారు.ఇక్కడ ముఖ్యంగా 881 రెవెన్యూ ఫారెస్ట్ సర్వే నెంబర్ లో ఉన్న భూములకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు పేర్కొన్నారు.ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1276 దరఖాస్తులు రెవెన్యూ సదస్సులో వచ్చాయని,అందులో 910 దరఖాస్తులు ఆన్ లైన్ లో అప్డేట్ చేయడం జరిగిందని తెలిపారు.నేడు రామాయంపేట మండల కేంద్రం రైతు వేదికలో జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గౌస్ మోయినోద్దీన్ రూరల్ ఆర్ఐ గోపి రెవెన్యూ అధికారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుతార్ పల్లిలో యోగపై అవగాహన కార్యక్రమం



**రామయంపేట,జూన్19(సూర్య రేఖ)**రామాయంపేట ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ శిక్షణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలం సుతార్ పల్లి గ్రామంలో యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. దశాబ్దకాలంగా యోగ విద్య అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పంచాయతీ సిబ్బందికి వివరించారు. యోగ చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ..**

**రాజేంద్రనగర్,జూన్ 19 (సూర్యరేఖ)** దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని,కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాటేదాన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు. యాత్రలో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కులగనన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కుల గననకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని గుర్తు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను పెంచి పేదవారిపై భారం మోపుతుందని, దేశంలో కుల మతాల గొడవలు సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకొని పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.



కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మామిడి చెట్టు శ్రీనివాస్, ఓం ప్రకాష్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు రైతు భరోసా ఇవ్వండి

**-మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రైతులకు అందని రైతు భరోసా నిధులు**
**- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రైతుల ఆందోళన**
**- మాపై ఎందుకు వివక్ష చూపుతున్నారంటూ ప్రభుత్వానికి రైతుల సూటి ప్రశ్న**
**- రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రైతులకు అన్యాయం చేయకండి**
**- సద్ది సురేష్ రెడ్డి**



**మేడ్చల్,జూన్19(సూర్యరేఖ) :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పంటలు పండించే రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులు పడుతుంటే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని రైతులకు మాత్రం ప్రభుత్వం మొండి చేయి చూపడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 49 వేల మంది రైతులు ఉండగా అందులో బుధవారం వరకు 4291 మంది రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులు జమ కాగా మిగతా 44,709 మంది రైతులకు రైతు భరోసా నిధులు పడలేదు. రైతు భరోసా కింద ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు రూ.6 వేల చొప్పున రైతు అకౌంట్లో నేరుగా వేస్తుంది. అయితే పక్క జిల్లాల రైతుల అకౌంట్లోకి ఇప్పటికే రెండు దఫాలుగా రైతు భరోసా నిధులు పడగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతుల అకౌంట్లో ఇప్పటివరకు చిల్లి గవ్వ పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాకు రైతు భరోసా ఇవ్వండి అంటూ రైతులు గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు.

**ఓఆర్ఆర్ వల్లనే రైతులకు మొండి చేయి ? :**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండడమే రైతులకు శాపంగా మారింది. రింగ్ రోడ్డు కు సమీపంలో ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు రావని సంబంధిత అధికారులు పేర్కొంటున్నట్లు తెలిసింది. రింగ్ రోడ్డుకు సమీపంలో కాకుండా కొంత దూరంలో ఉన్న గ్రామాల రైతులకైనా రైతు భరోసా నిధులను మంజూరు చేయొచ్చు కదా అని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలి**
**- డబిల్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పక్కన ఉన్న అన్ని జిల్లాల్లో పంటలు పండిస్తున్న రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేసి మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా రైతులకు మొండి చేయి చూపడం సరైన విధానం కాదని మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి పేర్కొన్నారు. పక్క జిల్లా రైతులకు ఇప్పటి వరకు రెండు విడతల్లో రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో పడినప్పటికీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రైతుల అకౌంట్లో ఇప్పటివరకు చిల్లి గవ్వ రాలేదని ఆరోపించారు. మేడ్చల్ జిల్లా రైతుల విషయంలో పక్షపాతం మాని రైతులందరికీ రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వేయాలని కోరారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**మందమర్రి,జూన్19(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అఖిలభారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ లు మాట్లాడుతూ. రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి అంకితమైందని,రాజీవ్ గాంధీ మరణం తర్వాత సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుండి రాహుల్ గాంధీ సోనియా గాంధీకి అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎనలేని కృషి చేసి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప కుటుంబం అని,ఈ దేశంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను ప్రారంభించి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుమారు 4080 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి,ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు పడుతున్న కష్టనష్టాలు తీరాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే తీరుతుందని అలాగే రాబోయే రోజుల్లో మన దేశానికి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని మైనార్టీ అధ్యక్షులు ఎండి జమీల్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి హాఫీజు,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకం రాజు,ఎండి సుకుర్ బూడిద శంకర్ జమాల్పూర్ నర్సోజి,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్ యువజన కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్,మంకు రమేష్ ఆకారం రమేష్,ఎర్ర రాజు,బుర్ర ఆంజనేయులు గౌడ్,మాయ తిరుపతి,బండి శంకర్ గౌడ్,రేగుల శ్రీనివాస్,ఆలం శంకర్ చేగుంట శంకరయ్య కొలిపాక సదానందం సురేందర్,లక్ష్మణ్,మంత్ రవి,రాకం సంతోష్ వీరన్న,తుంగపండి విజయ్ సామ్యూల్ రెడ్డి ఐలయ్య,చిప్పకుర్తి శశిధర్ వేణుగోపాల్ బత్తుల శ్రీనివాస్ సారంగం లింగమూర్తి శివ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,జూన్19(సూర్య రేఖ)** లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..న్యాయ సమాజ స్థాపనకు నడిచే మహానేత రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో ముున్ముందు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కైలాస్ శ్రీనివాసరావు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**రాజేంద్రనగర్,జూన్ 19 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు ట్టి.ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ...దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అడికే అర్జున్ ధనుంజయ బాస శ్రీనివాస్,మహమ్మద్ తాజుద్దిన్,ఖాళీల్,సరికొండ వెంక టేష్ నయీమ్,శ్రీనివాస్ రెడ్డి,బొల్ల వెంకటేష్ లక్ష్మారెడ్డి ఫయీమ్ మహేష్ గౌడ్,ఓం ప్రకాష్,మామిడి చెట్టు శ్రీనివాస్ భరత్,శ్రీనివాస్, సురేష్ ప్రత్యూష నారాయణ,యాదయ్య,గోపాల్ రెడ్డి,అనిల్,మదన్ గౌడ్ శరణమ్మ రాధా రెడ్డి అనిత, లావణ్య,తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు




**ముస్తాబాద్,జూన్19(సూర్య రేఖ):** రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలోని క్రిమి సంహారక మందు దుకాణాలను,మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు,ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా దుకాణానికి సంబంధించిన లైసెన్సులు,స్టాక్ రిజిస్టర్ లు,బిల్ బుక్ లు తనిఖీలు చేసి,డీలర్లు నకిలీ విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు విక్రయించద్దని,రైతులకు ఉపయోగపడే నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని,రైతులు,రషీదులు లేకుండా ఎరువులు,విత్తనాలను కొనుగోలు చేయకూడదని ఈ సందర్భంగా సూచించారు. ఎవరైనా ఎక్కడైనా అక్రమంగా ఎరువులు,విత్తనాలు,నిల్వ చేసిన,విక్రయించిన అధికారుల దృష్టికి తీసుకురావాలని,వెంటనే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.

## ఈ నెల 21న ఉప్పర్ పల్లి సాయిబాబా ఆలయ ద్వితీయ వార్షికోత్సవం.



**రాజేంద్రనగర్,జూన్19 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లి నిర్మించిన శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలకు దేవాలయం ముస్తాబైంది. ఈనెల 21వ తేదీన నిర్వహించనున్న వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యుడు సామ ఇంద్రపాల్ రెడ్డి కోరారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులలో విద్యార్థులకు 50 శాతం రాయితీ ఇవ్వాలి





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)** ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు.కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఫీజులలో 50 శాతం వర కు రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యాలను కోరా రు.ఆయన గురువారం నియోజకవర్గంలోని పలు స్కూల్,కాలేజ్ ల్లో స్వయంగా తిరిగారు. కార్పొరేట్ స్కూళ్లలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో కార్మిక పేద మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు





**ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం..**
**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ**
**విస్తృత స్థాయి సమావేశంలో నేతలు**

**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గం కో-ఆర్డినేటర్లు పారిజాత నరసింహారెడ్డి,దుర్గం భాస్కర్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. నియోజకవర్గంలోని పది డివిజన్లకు పార్టీ అధ్యక్షులతో పాటు ఇతర అనుబంధ సంఘాల పదవులను సైతం నియమించడం జరుగుతుందన్నారు.అన్ని రకాల పదవులు కూడా పార్టీ కోసం పని చేసినటువంటి వారిని మాత్రమే గుర్తించి ఇస్తామన్నారు.ఇప్పటికే అన్ని డివిజన్లకు సంబంధించిన పదవుల కోసం పోటాపోటీగా దరఖాస్తులు సమర్పించారన్నారు. కార్యక్రమంలో చర్లపల్లి ఉప్పల్,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ఎండి.రఫీక్,నాగ శేషు,కాశెట్టి ప్రసాద్ కోలేపాక అంజయ్య,కొప్పర సాయికిరణ్ గౌడ్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,విజయ్,శ్రీకాంత్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్,ఎస్సీ, బి.సి.సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు





**నిజాంపేట,జూన్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ఆవరణలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ పార్టీని తన భుజస్కందాలపై వేసుకుని నడిపిస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రానున్న రోజుల్లో రాహుల్ గాంధీజీని దేశ ప్రధానిగా కావాలని ఆరేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగరుగుల శ్రీనివాస్,వినోద్ నాయక్ చల్మెటి శివప్రసాద్,గట్కా శ్రీనివాస్ గౌడ్,కొమ్మట ఎల్లం,నాగరాజు,గవ్వల నరేష్,ప్రశాంత్, రాజు బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ...సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**మేడ్చల్,జూన్19(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో కిష్టాపూర్ లోని వీకర్ సెక్షన్ కాలనీ,అర్చనకాలనీలో రూ.37.50 లక్షల సిఅండ్ఐజిఆర్ఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న పలు సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి,మేడ్చల్ పురపాలక మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్,మేడ్చల్ పురపాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్లు అర్చనకాలనీలో రూ.16.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు కిష్టాపూర్ గ్రామ పరిధిలో రూ.4.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్మించనున్నారు.ఈ కార్యక్రమంలో పూడూరు ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ వేముల సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంట యాదయ్య,ప్రభు,తొంట సుధాకర్, అర్చనకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి కాలనీవాసులు కమలాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,గంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి,సత్యనారాయణ,మల్లారెడ్డి, వేముల రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట చివరి రోజున దాతలకు సన్మానం..



**నిజాంపేట,జూన్19(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట చివరి రోజులో భాగంగా నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ బహుకరించిన శ్రీకాంత్,తల్లిదండ్రులను అదేవిధంగా ప్రతిరోజు పాఠశాలకు మినరల్ వాటర్ అందిస్తున్న అంజాగౌడ్,ను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశురాములు, దాతలు శ్రీకాంత్ అంజాగౌడ్ రాజు గౌడ్,యాదగిరి గౌడ్,దుర్గరాజుగౌడ్,ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్ సుకన్య,నరేష్,చంద్రకాంత్,కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు వారితో పాటు డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ కూకట్పల్లి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు తోటకూర వజ్రేష్ యాదవ్,,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి





**నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్**
**రూ.35 లక్షలతో రాఘవేంద్రనగర్ లో**
**సీసీ రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్**

**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)** రోడ్డు నిర్మాణపు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అధికారులకు సూచించారు.గురువారం రూ. 35 లక్షలతో రాఘవేంద్రనగర్ లో నిర్మిస్తున్న నూతన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. నాచారంలో దాదాపుగా అన్ని ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి సిమెంట్ రోడ్లు వేయిస్తున్నామని కార్పొరేటర్ తెలియజేశారు.తొందర్లోనే మిగిలిన అన్ని ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పనులు సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా రోడ్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.ఇంజనీరింగ్ అధికారులు సీసీ రోడ్డు క్యూరింగ్ పనులను సక్రమంగా పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.వినీత్ వర్కింగ్ స్పెక్టర్ విజయకుమార్ బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్,విఠల్ యాదవ్,తోట ప్రభావతి,కట్ట బుచ్చన్నగౌడ్ అశోక్,నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీ జన్మది వేడుకలు





**1000 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ..**

**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఉప్పల్ నియోజకవర్గం ఘనంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేరెడ్డినగర్,నవరంగ్ గూడ ప్రాథమిక పాఠశాల లో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ విద్యార్థులకు1000 నోట్ బుక్స్, పెన్స్,పెన్సిల్స్,మధ్యాహ్న భోజనం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ... నేడు తెలంగాణలో 550 కొత్త స్కూల్స్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్లో చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయకుమార్,ఉపేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ధర్మనాయక్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్, శ్రీ రాములవారి టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి సంపత్ మల్లయ్య ఇందిరమ కమిటీ మెంబెర్ సురేష్ చైతన్య హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రఘు,వెల్లి గుట్ట డైరెక్టర్ ప్యాట మురళి గారు, యూత్ కాంగ్రెస్ జంగీర్, ముస్తఫా, సీనియర్ నాయకులు మల్లునాయక్, సంజీవ్,భాను, భాస్కర్, సీదులు, ప్రకాష్, బొట్టు యాదగిరి, కంకయ్య, సోమయ్య పాషా, చోట,అశోక్,మహిళా నాయకురాలు లక్ష్మి పావని ధనలక్ష్మి, సంధ్య మంజుల యాకమ్మ మరియు స్కూల్ ప్రిన్సిపాల్ మిచియల్ రెడ్డి పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన శంకర్‌పల్లి బీజేపీ నేతలు..



**శంకర్‌పల్లి,జూన్ 19 (సూర్యరేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని శంకర్‌పల్లి మండల,మున్సిపల్ బిజెపి నాయకులు గురువారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిశారు.మాజీ సీఎంను స్థానిక నేతలు శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు.రానున్న సంస్థాగత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండల,మున్సిపాల్టీలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని,పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక నేతలకు సీఎం సూచించినట్టు రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ పేర్కొన్నారు.మాజీ సీఎంను కలిసిన వారిలో సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా,మాజీ ఎంపీపీ నరసింహ, భయానంద్ చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆంజనేయులు గౌడ్,రాజశేఖర్ రెడ్డి,గాలయ్య, సింహరాజు ఉన్నారు.

## తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్ ఓనర్ అసోసియేషన్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఇల్లిటం నరసింహారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక..



**ఉప్పల్,జూన్19(సూర్యరేఖ)** తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్ ఓనర్ అసోసియేషన్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఇల్లిటం నర్సింహారెడ్డిని అసోషియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ...నామీద నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు అధ్యక్షులు కే.గోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు పి.మల్లేష్ జాయింట్ సెక్రెటరీ కె.సోమయ్య,ఎస్.వెంకటేష్,ఆర్గనైజేషన్ సెక్రటరీ ఏ.బాల్ రెడ్డి.జి.అనిల్ కుమార్,వి.సంతోష్, ఏండి షరీఫ్ హెచ్.రమణారెడ్డి ఏం.సంతోష్ రెడ్డి, కోశాధికారి ఏం.కొండల్ రెడ్డి,కె.హరీష్,అడ్వైజర్స్ వైకేసి అస్విన్ రెడ్డి,జి.రాములు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి.శ్రీనివాస్ ఎం.మధు ఏ.రాజేశ్వరరావు,పి. సత్యనారాయణ,ఎస్.మహేష్,మధుసూదన్ రెడ్డి,బి. యాదయ్య కమిటీ సభ్యులందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాకు బాధ్యత అప్పగించిన అసోసియేషన్ మిత్రులకు రుణపడి ఉంటానని తెలిపారు.ఎలాంటి సమస్యలు వచ్చినా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన పూర్వ విద్యార్థి..



**నిజాంపేట,జూన్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజ్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి తోత్తోల గణేష్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు గురువారం ఉచిత నోట్ పుస్తకాలు అందించడం జరిగింది.ఈ సందర్బంగా గణేష్ మాట్లాడుతూ...మా గ్రామంలో మా పాఠశాలను కాపాడుకుందాం అనే ఉద్దేశంతో నా వంతు సహాయాన్ని అందించామని,మున్ముందు పాఠశాల ప్రగతికి అన్ని విధాలా ముందుటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్ ఉపాధ్యాయులు రాజు,గ్రామ కార్యదర్శి రాములు చంద్రశేఖర్ నరేష్ ఆంజనేయులు రామచెంద్రం ప్రభాకర్,శ్రీనివాస్,స్వామి, నరేందర్ మల్లయ్య లింగం,మహేష్,కందూరి,ప్రవీణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**నిజాంపేట,జూన్19(సూర్యరేఖ)**మండల పరిధిలోని కాసింపూర్ నగరం గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం చేపట్టి ముగ్గు పోయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి హాజరై ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ప్రశాంత్ గౌడ్ హౌసింగ్ ఏఈ సంధ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామచందర్ నాయక్,భాగ్యలక్ష్మి,గూగులోత్ రవి,పాత్లోత్ శంకర్, ధరావత్ విట్టల్,మైపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..




**నిజాంపేట,జూన్19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్,పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా గ్రామ ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నా రు.ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి రోగాలు దరిచేరవన్నారు.సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిగ్రామ ప్రజలకుసూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అనురాధ, బాలమణి, ఆశవర్కర్లు అనిత కొమ్మాట బాలమణి,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి..

**కంజామల్పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి**



**అందోల్,జూన్19(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఖాంజామల్పూర్ గ్రామంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మంజూరైన మొదటి విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరేష్,నాయకులు సిద్ధారెడ్డి, నగేష్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి..






**వర్షాకాల ముందస్తు పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)** పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసాధించడం జరుగుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అన్నారు.పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు.జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం పారిశుధ్యంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను కార్పొరేటర్ మందు ముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప్పల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్,గాంధీనగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్లను,ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ డి.ఈ.చందన చౌహాన్ లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవ్ రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి,మహంకాళి రాజు అలుగుల అనిల్ కుమార్,నాగారం వెంకటేష్, ప్రేమ్ కుశంగల సతీష్ ముదిరాజ్ కాటపల్లి విజయ్ కుమార్,బొడిగె మల్లేష్,నాగు నాయక్ ఉపేందర్, కావాలి రాము,ప్రశాంత్ రెడ్డి,శానిటైజర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 17న చేపట్టబోయే రైల్ రోకోకు మద్దతు తెలిపిన తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వరికుప్పల గంగాధర్ బృందం

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్19 (సూర్యరేఖ)** రాష్ట్ర శాసనసభ,శాసన మండలి లో పాస్ అయిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుండా తాత్సారం చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జూలై 17న చేపట్టబోయే రైల్ రోకో కార్యక్రమానికి తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేత వరికుప్పల గంగాధర్ సభ్యుల బృందం మర్యాదపూర్వకంగా కలసి మద్దతు లేఖను అందజేశారు.ఈ సందర్భంగా వరికుప్పల గంగాధర్ మాట్లాడుతూ...జూలై 17న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుండా తాత్సారం



చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని అన్నారు.రైల్ రోకో కార్యక్రమానికి తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని వరికుప్పల గంగాధర్ పేర్కొన్నారు.కల్వకుంట్ల కవితను కలసిన వారిలో జి.సాయికిరణ్ లక్ష్మణ్ అలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు







**బెల్లంపల్లి,జూన్19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,ఆధ్వర్యంలో పార్లమెంట్ ప్రతిపక్ష నేత,కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో,నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని భగవంతుని కోరారు. దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే,దేశం అభివృద్ధి దిశగా ముందుకు పోవాలంటే రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు యువతకు దేశం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని దేశ ప్రజలందరూ సంతోషంగా గడుపుతారని అందుకోసం కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,సీనియర్ నాయకులు ఎంఎ నయీమ్,రాష్ట్ర మహిళా నాయకురాలు రొడ్డ శారద,మాజీ కౌన్సిలర్ గేల్లీ రాజలింగు మైనార్టీ నాయకులు నిజాం,ఎస్సీ సెల్ నాయకులు రేగుల రాజలింగు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ సన్నీ బాబు,వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్,పట్టణ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు భూపెల్లి రాజేశ్వర్,మాజీ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

### 21న ఆర్యవైశ్య భవనం కార్వాన్ లో శ్రీఅలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం..




**నాంపల్లి,హైద్రాబాద్,జూన్19 (సూర్యరేఖ)** ఆర్యవైశ్య సంఘం పురాణాపూల్ కార్వాన్ నేత్రత్వంలో ఈనెల 21న ఆర్యవైశ్య భవనం కార్వాన్ లో శ్రీఅలి వేలుమంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీగణపతి లక్ష్మీసుదర్శన యాగం,ఊరేగింపు మహోత్సవం ఇత్యాది కార్యక్రమాలు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఐపిపి యాద శ్రీనివాస్ గుప్తా,సంఘం అధ్యక్షులు గుండా సురేష్ గుప్తా,మాజీ అధ్యక్షులు మాడి శెట్టి సదానందం గుప్తా,కిషోర్ కుమార్ గుప్తా,జాలవాడి ధనుంజయ గుప్తా తదితరుల బృందం పిలుపునిచ్చారు.

### సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు..

**జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**



**మంచిర్యాల,జూన్19 (సూర్యరేఖ)** అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18 నుండి 27వ తారీఖు వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ – శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దివ్యాంగులు,వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమశాఖ తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వం సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని,జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు,14 బ్యాటరీ వీల్ చైర్స్,18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు,1బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్,5 హైబ్రిడ్ వీల్ చైర్లు,14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు) 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య),22 టాబ్స్,25జి స్మార్ట్ ఫోన్,11 చేతి కర్రలు,3 వీల్ చైర్లు,1 చెవిటి మిషన్,6 ట్రై సైకిల్లు,6 వీల్ చైర్స్,23 క్రచెస్,2 చెవిటి మిషన్లు,23 వాకింగ్ స్టిక్స్,11 స్మార్ట్ కేన్స్,11 ఎం.సి.ఆర్.చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు.అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో లో ఈ నెల 27వ తారికులోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని,ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నంబరు 155326 లో సంప్రదించాలని,అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### దొంగతనం కేసును చేదించిన పోలీసులు నిందితులను రిమాండ్ కు తరలింపు..




**నిజాంపేట,జూన్19(సూర్యరేఖ)** మండలం కల్వకుంట పెద్దమ్మ,గంగమ్మ దేవాలయాలలో గత నెల 30 న రాత్రి దొంగతనం జరిగిన కేసులో దర్యాప్తు చేసి నిందితుడు తాళ్ళపల్లి గ్రామానికి చెందిన ఆందోల్ నవీన్,వ్యక్తిని పట్టుకొని గురువారం రిమాండ్ కు తరలించారు.అలాగే నిజాంపేట మండల కేంద్రంలోని జియో,ఎయిర్ టెల్, టవర్కు సంబంధించి నాలుగు నెలల క్రితం 48 బ్యాటరీలను అలాగే రామాయంపేట,చిన్న శంకరంపేట,పరిధిలో సెల్ టవర్స్ సంబంధించి దొంగతనం చేసిన కేసులో నిందితులు డి.ధర్మారం గ్రామానికి చెందిన గుర్రం శ్రీకాంత్,గుర్రం యాదగిరి,లను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించనైనదని ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.ఎవరైనా తమ ఇంటికి తాళం వేసి వేరే గ్రామాలకు వెళ్లినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

### ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగ సంబరాలు..



**మందమర్రి,జూన్19,(సూర్యరేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న(శనివారం)సింగరేణి సేవా సమితి ఆధ్వర్యం లో పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఉదయం 5:30 గంటలకు యోగా సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందని పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యోగ మాస్టర్ ముల్కల్ల శంకర్ కోరారు. గురువారం నిర్వహించిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ... యోగ అనేది ప్రాచీన భారతీయ ఋషుల నుండి మనకు అందిన గొప్ప అమూల్యమైన బహుమతి అని అన్నారు.2014లో ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని ఆమోదించి ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ యోగ సాధనను గౌరవించడానికి ప్రపంచ వ్యాప్తంగా దాని ప్రయోజనాలను ప్రోత్సహించ డానికి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్,మందమర్రి మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ,సీఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.అలాగే పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఉద్యోగ, వ్యాపార సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు,వాకర్స్ అసోసియే షన్, యోగా శ్రేయోభిలాషులు,యోగా అభ్యాసకులు, యోగా అభిమాను లు,పట్టణ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

# భారతరత్న అంబేద్కర్ కు కాంగ్రెస్ చేసిన అవమానం మరువలేనిది




**దళిత జాతి ఏకమై కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా తరిమికొట్టాలి.. ఓం ప్రకాష్ భీష్మ**

**నాంపల్లి, హైద్రాబాద్,జూన్19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డిఎ) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జియాగూడ డివిజన్ లో 11 సంవత్సరాల సుపరిపాలన,పేదల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోదీ చేసిన కృషిపై ప్రజలను చైతన్యం చేయడానికి బిజెపి అనుబంధ గోల్కొండ జిల్లా దళిత మోర్చ కోశాధికారి రామగల్ల ప్రేమకుమార్ అధ్యారంలో అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దళిత మోర్చ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఓం ప్రకాష్ భీష్మ హాజరై మాట్లాడుతూ..పేదల జీవితాలను మెరుగుపరచడం, అందరికీ అభివృద్ధి అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రధాని అని అన్నారు.సామాజిక న్యాయం అనేది కేవలం చర్చలకే పరిమితమైన అంశం కాదని,అది మా నిబద్ధత బీజేపీ వీపీ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినప్పుడు అంబేద్కర్ కు భారతరత్న లభించిందని పార్లమెంటులో స్థలం లేదని చెబుతూ కాంగ్రెస్ ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడానికి కూడా నిరాకరించింద న్నారు.కానీ బిజెపి అదే పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఘనంగా ఆవిష్కరించిందని గుర్తు చేశారు.అంబేద్కర్ ఆర్థిక ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ భీమ్ యాప్ న్న ప్రారంభించారని ఇది యూపీఐ ఆధారంగా డిజిటల్ పేమెంట్స్ ను ప్రోత్సహిస్తూ చిన్న,మధ్య తరహా వ్యాపారులు రైతులు,ఆర్థికంగా బలహీన వర్గాలకు సాధికారత కల్పించడానికి ఉపయోగపడుతోందన్నారు. భారతరత్న అంబేద్కర్ కు కాంగ్రెస్ చేసిన అవమానం మరువలేనిదని దళిత జాతి ఏకమై కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ,సీనియర్ నాయకులు రమేష్ చోగ్లే,మాణిక్ ప్రభూ,శివ యాదవ్,బన్నీ లాల్ సూరజ్,మాధవి,సద్గుణ,కళ్యాణి,సాయి కిరణ్ చెన్నయ్,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

**వామపక్ష విద్యార్థి సంఘాలు**

**మంచిర్యాల,జూన్19(సూర్యరేఖ)** మంచిర్యాల కాలేజీ రోడ్ లో గల నారాయణ పాఠశాలలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా పాఠశాలల్లోనే అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్నారని గురువారం పాఠశాల ముందు వామపక్ష విద్యార్థి సంఘాల ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కనీసం ఎంఆర్ పి ధర లేకుండా పుస్తకాలు,టై,బెల్ట్,షూ పేర్లతో 5000 నుండి 15000 వరకు విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ వసూలు చేస్తున్నారాన్నారు. పాఠశాలల్లో పుస్తకాలు అమ్మవద్దని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో మాత్రం విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిడి తీసుకొస్తూ పుస్తకాలు టై బెల్ట్,షూ కొనాలని వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా అడ్మిషన్ల పేరుతోటి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారాన్నారు. ఈ సమస్యపై మంచిర్యాల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ నామమాత్రంగా,చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడం జరిగిందని అన్నారు. పాఠశాలలో ఉన్నటువంటి పుస్తకాల గోదాం తాళం వేసారన్నారు. విద్యాశాఖ అధికారులు కేవలం కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారు. కాబట్టి,దీనిపై కలెక్టర్ స్పందించి సంబంధిత విద్యాశాఖ అధికారులును డిఈఓను జిల్లా నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తూ,ఎంఆర్పి ధర లేనటువంటి పుస్తకాలు అమ్ముతున్న నారాయణ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి సెక్రటేరియట్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్,ఏఐఎస్ బిజిల్లా కార్యదర్శి సన్నీగౌడ్,యూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి,జిల్లా నాయకులు పిడిఎస్ యూపి సికిందర్,ఏఐఎస్ బి. సుమన్,యూఎస్ ఎఫ్ఐ మనిచరణ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# డిగ్రీ అడ్మిషన్లు 25 తేదీ వరకు గడువు పెంపు

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి..**
**డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి..**
**ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

**బెల్లంపల్లి,జూన్19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25వ తేదీ వరకు గడువు పెంచడం జరిగినదని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని,వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు.దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఇప్పటికే రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా..మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని.ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని.ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ,బీకాం,బీఎస్సీ ఎంపీసీ,బిజెడ్ సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్.బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్,దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు.డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ని సంప్రదించాలని తెలిపారు.




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,జూన్19 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లోని ఎస్ వైసి మున్సిపల్ గ్రౌండ్స్ వద్ద ఉప్పల్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్,అశోక్ నగర్ లో మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి,మల్లాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..

**ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్**




**మేడ్చల్,జూన్19 (సూర్యరేఖ)** ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ హెచ్చరించారు.మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు గురువారం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...మద్యం సేవించి ఆటోలను నడపద్దని,రాంగ్ రూట్ ప్రయాణం చేయోద్దని,విధిగా యూనిఫామ్ ధరించాలని సూచించారు. ఆటోలను అతివేగంగా నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎర్ర విజయ రావు,కిషోర్,ఇస్మాయిల్, సుధాకర్,ఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షులు మోహన్ రెడ్డి,బిక్షపతి,ప్రభాకర్,సంతోష్ కృష్ణ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా తిరుమలలో ప్రత్యేక పూజలు చేసిన పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్



**కామారెడ్డి,జూన్19(సూర్య రేఖ)** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..లోక్సభ ప్రతిపక్ష నాయకుడు భారత ప్రజల నమ్మకం న్యాయ సమాజ స్థాపనకు నడిచే మహానేత రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు.దేశ ప్రజలు నూతన దిక్సూచి కావాలని కోరుకుంటున్నారని ఆమె అన్నారు.నానమ్మ ఇందిరాగాంధీ సౌర్యాన్ని తండ్రి రాజీవ్ గాంధీ త్యాగ స్వరూపాన్ని ముద్దుగా ధరించుకున్న రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కావాలని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు.భారతదేశ భవిష్యత్తు ఆశాజ్యోతి త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని ఆమె అన్నారు.భారత ప్రజాస్వామ్యాన్ని రాజకీయ సాంస్కృతిక విలువలను కాపాడేందుకు తన జీవితాన్ని అర్పించిన యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు.రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తిరుమల తిరుపతి వెంకన్న స్వామిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు.కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# జైల్లే నయం..!!

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో నలుగుతున్న బాల్యం..
విద్యా ప్రమాణాలు గాలికి వదులుతున్న యాజమాన్యాలు..
హాస్టళ్ల కన్నా బందెల దొడ్లల్లో నయం..
పాఠశాలలు నిబంధనలు బేఖాతరు చేస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ..
బహుళ అంతస్థుల భవనాల్లోనే చదువులు..
కంటికి కనిపించని ఆటస్థలాలు..
ఆందోళనలో తల్లిదండ్రులు..
అవమానం భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థులు..







తల్లిదండ్రుల ఆశ..ఆశయాలే కార్పోరేట్ పెట్టుబడి..పిల్లల భవిష్యత్ కోసం వారు పడే తపన వారికి కాసులు కురిపిస్తోంది.తల్లిదండ్రుల బలహీనతలపై కార్పోరేటు,ప్రైవేటు పాఠశాలలు ప్రతి ఏటా వ్యాపారం చేస్తున్నాయి.కార్పోరేట్ ముసుగులో లక్షలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి.నియంత్రించాల్సిన పాఠశాల విద్యాశాఖ చోద్యం చూస్తోంది.వేసవి సెలవుల అనంతరం మేడ్చల్ మండలంలో గత గురువారం నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి.అదే సమయంలో తల్లిదండ్రులు ఖర్చులకు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది.ఈ నేపథ్యంలో అడ్మిషన్ ఫీజు,బిల్డింగ్ ఫీజు,కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్,స్పోర్ట్స్,స్పెషల్ డేస్,కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు,నోటు- పుస్తకాలు యూనిఫారం షూ టీషర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నారు..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్19(సూర్యరేఖ)** విద్యా సంస్థలు తెరుచుకుని వారం రోజులయింది. కానీ మేడ్చల్ మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థలు మాత్రం ప్రభుత్వ నిబందనలు పాటించడం లేదు. విద్యా ప్రమాణాలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల్లో విద్యాబోధన చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.వేసవి సెలవులలో ప్రైవేట్ పాఠశాలలు అందమైన బ్రోచర్లు,పిల్లల ఫోటోలను నిలువుట్టదంలా ఫ్లెక్సిల్లో వేసి విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నారు. ఆ తరువాత సౌకర్యాల గురించి పట్టించుకోవడం లేదు. ప్రతి సంవత్సరం వేలకు..వేలు ఫీజులు కట్టి అరకొర వసతుల మధ్య విద్యార్థులు చదువులు కొనసాగించాల్సి వస్తుంది.స్కూళ్లలో లిఫ్టులు సౌకర్యం లేదు.10 నుంచి 15 కేజిల బరువున్న పుస్తకాలను నాలుగైదు అంతస్థులపైకి మోయడానికి పిల్లలు పడ్తున్న బాధలు అంతా ఇంతా కాదు. మేడ్చల్ మండలంలోని పలు వాణిజ్య సముదాయాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పాఠశాలలను నెలకొల్పడం వల్ల స్కూళ్లు వదిలినప్పుడు ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు నిత్యం బయపడుతూ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా గాలికి వదిలివేయడం పట్ల విద్యార్థి సంఘాలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి.వాస్తవంగా విద్యా వ్యాపారంలో అరితేరిన వారు ఎవరంటే ఎవరైన సరే..ఇట్టే చెబుతారు పలు ప్రైవేట్ విద్యా సంస్థల పేరు.ఈ విద్యా సంస్థలలో ప్రతి ఏటా విద్యా మాటున దోపిడికి పాల్పడుతున్న ఇదేమని అడిగేవారు లేరు. వాస్తవంగా ఈ ప్రైవేట్ విద్యా సంస్థలు చదువులో చిట్టచివరి అని చెప్పవచ్చు. ఒకరో..ఇద్దరో విద్యార్థులకు పరీక్షల్లో ర్యాంకులు రాగానే వారిని అందమైన బ్రోచర్లు ప్లెక్సిలపై నిలువుటద్దంలా చూపి విద్యాలోకాన్ని మాయాలోకంలో విహారింప చేయడం ఈ కార్పోరేట్ విద్యా సంస్థలకు చెల్లింది.కానీ ఈ విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాల విషయంకు వస్తే మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉంటుంది.ఇక విద్యా సంస్థల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు లేకపోగా విద్యాబోధన పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి మాత్రం పీజులను జలగల్లా పీడుస్తూ వేలవేలకు దండుకుంటు న్నారు.కేవలం ధనార్జనే ధ్యేయంగా ఈ విద్యా సంస్థలు మండలంలో కొనసాగుతున్నా విద్యాశాఖ అటువైపు కన్నేత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.

**-అధిక శాతం బహుళ అంతస్థుల్లోనే..**

కార్పోరేట్ విద్యా సంస్థల్లో అధిక శాతం బహుళ అంతస్థుల్లోనే ఉన్నాయి.ఈ విద్యా సంస్థల అపార్టుమెంట్లు ఐదు ఫ్లోర్ల నుంచి మూడు ఫ్లోర్ల వరకు ఉన్నాయి.వీటివల్ల చాలవరకు విద్యార్థులు వాటిలోనే విద్యను కొనసాగిస్తున్నారు.ఈ బహుళ అంతస్థులు కూడ రహదారులకు సమీపంలో వాణిజ్య సముదాయాలలోనే ఎక్కువగా ఉన్నాయి. వీటివల్ల పాఠశాలలు విడిస్తే చాలు ఒక్క సారిగా వందల సంఖ్యలో విద్యార్థులు పలు ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి బయటకు రావాల్సి వస్తుంది. దీంతో ఎక్కడ రోడ్డు ప్రమాదాలకు తమ పిల్లలు గురవుతారోనన్న భయం తల్లిదండ్రులకు లేకపోలేదు. అయినప్పటికి చదువుల కోసం బలవంతంగా తమ పిల్లలను ఆయా విద్యా సంస్థలకు పంపుతున్నారు. ఇక ఈ విద్యా సంస్థలు నిర్వహిస్తున్న బహుళ అంతస్థుల్లో కూడ చాల వరకు రాకపోకలకు సరైన మార్గాలు లేకపోవడం,ఇరుకు మెట్ల మార్గం గుండానే తరగతి గదులకు విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.దీంతో తమ భుజాలపై 5 నుంచి 10 కేజిల పుస్తకాల బరువుమోస్తూ విద్యార్థులపై అంతస్థుకు చేరుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.ఇక ఈ భవంతికి అగ్నిమాపక శాఖ అనుమతులు ఉన్నప్పటికీ,ఈశాఖ నిబంధనల మేరకు ఆయా విద్యా సంస్థలు పాటించకపోవడం గమనార్హం. పొరపాటున అగ్ని ప్రమాదం జరిగిందంటే భారీ నష్టం జరిగే అవకాశం లేకపోలేదు.వాస్తవంగా బహుళ అంతస్థులో విద్యా సంస్థలు నిర్వహిస్తే వాటికి చుట్టుగా గ్రిల్ ఏర్పాటు చేయడంతో పాటు ఒకే మార్గం కాకుండా మరో మార్గం ద్వారా బయటకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి.కానీ కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థల్లో అలాంటివి ఏమి కనిపించవు. వీటివల్ల విద్యార్థుల భద్రతకు భరోసా లేకుండా పోయింది.

**-ఇరుకు గదుల్లోనే నలిగిపోతున్న బాల్యం..**

చాల వరకు పలు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఇరుకు గదులలోనే విద్యార్థుల బాల్యం మగ్గుతుంది. వాస్తవంగా జీఓ నెంబర్ 1నిబంధన మేరకు ఒక్కొక్క గది విస్తీర్ణం అనుగుణంగా 30 నుంచి 35 మంది విద్యార్థులు క్లాస్లో ఉండాల్సి ఉంది.ఇటీవల వాటిని మరింత కుదించారు.కాని పలు విద్యా సంస్థలు 50 నుంచి 60 మంది విద్యార్థులను క్లాసలో కుక్కుతున్నారు.ఇక ఈ విద్యా సంస్థలకు ఎక్కడ కూడ క్రీడా మైదానాలు లేవు..ఇక పాఠశాలలో పీఇటీలు ఉన్నారనే మాటే కాని వారిని ఆయా పాఠశాల విద్యార్థుల క్రమ శిక్షణ నేర్పించే వరకే పరిమితం చేశారు. విద్యార్థులకు క్రీడలు దూరమవుతుండగా చదువుల పేరిట వారిని మరింత మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.దీంతో ఆయా విద్యా సంస్థలలో విద్యను అభ్యసించాలంటేనే ప్రస్తుతం విద్యార్థులు భయపడిపోతున్నారు.గాల్లో దీపాల్లా విద్యార్థుల్లో ఆందోళన ఉన్నప్పటికీ కానీ తమ తల్లిదండ్రుల మనస్సు నొప్పించలేక ఇష్టం ఉన్నా. లేకున్నా ఆయా విద్యా సంస్థలలో ఉన్న అన్ని బాధలు భరిస్తూ విద్యను అభ్యసిస్తుండటం గమనార్హం.

**-మౌళిక వసతులు ఏవి..**

ప్రైవేట్ విద్యా సంస్థలలో ఎక్కడ కూడ కనీస మౌళిక వసతులు లేవనే చెప్పవచ్చు..విద్యాశాఖ పొందుపరిచిన మేరకు జీవో నెంబర్ 1247 మేరకు ఆయా విద్యా సంస్థల్లోని క్లాస్ తరగతులకు తగిన విస్తీర్ణం మేరకు ఉండాలి.కాని ఇలా ఎక్కడ లేవు. చాలచోట్ల అనుమతులు లేని భవంతులను అద్దెకు తీసుకొని వాటిలో విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు.పలు ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబందించిన భవనాలను పురపాలక సంఘం అనుమతులు కూడ పూర్తిస్థాయిలో లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక విద్యా సంస్థలలో విద్యార్థులకు భోజనాలు చేయుటకు ప్రత్యేకంగా హాల్ ఉండాలి. అయితే ఈ విద్యా సంస్థల్లో ఎక్కడ కూడ కనపడవు. ఇక పాఠశాలలోని సిబ్బంది బాలికలు తీరిక సమయంలో సెదతీరేందుకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలి.అయితే ఇవి ఎక్కడ కనబడవు.వీటితో పాటు విద్యార్థులకు అటస్థలాలు, జీమ్ తదితర ఏర్పాటు చేయాల్సి ఉండగా,అలాంటి ప్రమాణాలు పాటించిన దాఖలాలు లేవు.ఇక విద్యా సంస్థలలో వచ్చే ఆదాయన్ని వాస్తవంగా 20 శాతం ఆయా విద్యా సంస్థల అభివృద్ధికి వినియోగించి,50 శాతం ఆయా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల జీతాలు,ఇతర సిబ్బంది జీత భత్యాలకు వినియోగించాలి.అయితే ఇక్కడ నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు.ఆయా ప్రైవేట్ సంస్థలలో పేరుకే కనీస విద్యార్హత కలిగిన టీచర్లు ఉన్నారే కానీ,ఎక్కువ శాతం డిగ్రీ చదివిన వారే విద్యార్థులకు చదువులు చెబుతుండటం గమనార్హం. విద్యాశాఖ రికార్డులు మాత్రం వీరికి వేతనం రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు ఇస్తున్నట్లు ప్రకటిస్తున్నా వాస్తవ విషయంకు వచ్చే సరికి రూ. 6వేల నుంచి రూ.10వేలకు మించి ఇవ్వడం లేదు. ఇక పిఎఫ్,ఈఎస్ఐ మాట దేవుడెరుగు.

**-ఇంత జరుగుతున్నా పట్టించుకోని విద్యాశాఖ..**

మేడ్చల్ మండలంలో నిర్వహిస్తున్న పలు ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్య మాటున జరుగుతున్న దోపిడిని పట్టించుకునే స్థితిలో విద్యాశాఖ లేకపోవడం విమర్శలకు కారణమవుతుంది. కనీసం ఆయా విద్యా సంస్థలలో లోపాలను ఎత్తిచూపుతూ అటు విద్యార్థి సంఘాలు,ఇటు పత్రికల్లో వస్తున్న కథనాలను చూసైనా విద్యాశాఖ అధికారులకు గుండె కరగడం లేదు.కనీసం ఆయా విద్యా సంస్థల మెట్లను ఎక్కే ధైర్యం కూడా వారిలో కనిపించడం లేదు. ఇప్పటికే పలు ఆరోపణలు వచ్చినా జిల్లా విద్యాశాఖ అధికారి కనీసం పరిశీలించిన దాఖలాలు లేవు.

## వికసిత భారత్ సంకల్ప సభ



**కామారెడ్డి,జూన్19(సూర్య రేఖ)** భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో వాసవి గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే అరుణ తార హాజరై అనంతరం వాసవి గార్డెన్స్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అరుణా తార మాట్లాడుతూ. నరేంద్రమోదీ గత 11 సంవత్సరాలుగా అనేక విజయాలు సాధించడం జరిగిందని,ఆర్దికంగా,సాంస్కృతికంగా,దౌత్యపరంగా,అన్నిరంగాల్లో దేశాన్ని ముందుకు నడిపించడంలో నరేంద్ర మోదీ విజయం సాధించారని అన్నారు.పల్లె నుంచి పట్నం వరకు,గల్లీ నుండి డిల్లీ వరకు జరిగిన ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని అన్నారు.రాబోయే రోజుల్లో భారత్ ను విశ్వగురువుగా తీర్చి దిద్దడమే మోదీ లక్ష్యమని అందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కంకణబద్ధుడై ఉండాలని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని మెజారిటీ సాధించిందని,అదే స్ఫూర్తితో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని అన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**మందమర్రి,జూన్19(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలో కాంగ్రెస్ పట్టణ సేవాదళ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు, మిఠాయి పంపిణీ చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ...భారతదేశ భవిష్యత్తు ఆశాజ్యోతి, త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని రాజకీయ సాంస్కృతిక విలువలను కాపాడేందుకు తన జీవితాన్ని అర్పించిన యువనాయకుడు భావి భారత ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అని కొనియాడారు.రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఎండి హాఫీస్ నెరువట్ల శ్రీను, గడ్డం రజిని,ఆలం శంకర్,నర్సోజి,కనకం రాజు శివ వేణు,చోటు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## జేష్ఠ బహుళాష్టమి సందర్భంగా గురుపీఠంలో ప్రత్యేక పూజలు



**శివంపేట,జూన్19 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గురుపీఠం వ్యవస్థాపకులు జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ నిర్మించిన దేవాలయాలలో గల దత్తాత్రేయ పంచాయతనము సాయిబాబా దేవాలయాల్లో జేష్ఠ బహుళ అష్టమి తదుపరి నవమి గురువారం పురస్కరించుకొని జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురుదేవులు ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కొడకంచి ఝాన్సీ- కొడకంచి సుదర్శన్ గౌడ్ దంపతులు శ్రీ గురుపీఠంలో జరిగే ప్రతి గురువారం అన్నప్రసాదంనకు సరిపోయే బియ్యాన్ని శాశ్వతంగా వారి అమ్మానాన్నల పేరు మీద ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గూడూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లి బిక్షపతి వచ్చే పౌర్ణమి రోజు బిక్షపతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్ వారి దంపతులు అన్న ప్రసాద్ చేయడానికి నిర్ణయించారు. అదేవిధంగా శెట్టిపల్లి బిక్షపతి,భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్ లో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తులు విరాళాలు సమర్పించే ఒక్కొక్కటి 9500 విలువగల హుండీలను బహుకరించారు. కొడకంచి సుదర్శన్ గౌడ్ దంపతులకు శెట్టిపల్లి బిక్షపతి గౌడ్,భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు అంజయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్ దంపతులకు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపరుల,షిరిడి సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు లభించాలని,ఆ గురుదేవులను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రార్థిస్తున్నారు. వారందరినీ శ్రీ సాయి సమక్షంలో ఉచితపూర్వకంగా శాలువతో మెమెంటులతో సత్కరించబడినది.

# గ్రేటర్ లో మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా




అభివృద్ధి పనుల పరిశీలనలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్19(సూర్యరేఖ)**గ్రేటర్ లోనే మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అభివృద్ధి పనులలో భాగంగా శాంతినగర్ అయ్యప్ప స్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు పనులను తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులు పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి పెండింగ్ లో ఉన్న పలు పనులను ఇతర సీసీ రోడ్డు,భూగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ. డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనుల ఎక్కడ కూడా నాణ్యతలో రాజీ లేకుండా అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని వెల్లడించారు.ప్రజలకు కనీస వసతుల కల్పనలో వెనక్కు తగ్గకుండా పని చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ నర్సిరెడ్డి,రమేష్ రెడ్డి,కొండలు తలారి చిన్న నాగేష్,నందు,శంకర్ రెడ్డి,రాజు అంజి మొహమ్మద్ షకీల్,జీహెచ్ఎంసీ సిబ్బంది శేఖర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఖాజా విందు కార్యక్రమం




భారీగా హాజరైన బంధుమిత్రులు,అభిమానులు

**అందోల్,జూన్19(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామంలో జిల్లా మైనార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రహిమాన్ చిన్న కుమారుడు ఖాజా విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి, మాజీ మంత్రి దివంగత పరిదోద్దీన్ కుమారుడు తన్వీర్ తెలంగాణ మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇర్ఫన్ బాబా,జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంజయ్య మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్ రోడమేస్త్రినగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ రాజమండ్రి కదిర్ సబ్ కుత్ బుల్లా పూర్ మైనార్టీ నాయకులు చాంద్ పాషా,మన్నాను,మాజీ సర్పంచ్ హమీద్ మాజీ కోప్షన్ మెంబర్ జహీర్ డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్ మునిపల్లి నరేందర్ గౌడ్ రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదారనాథ్ పాటిల్,మాజీ కోఆప్షన్ మెంబర్ సదక్ పటేల్ మాజీ ఎంపీటీసీ మహంకాళి,మాజీ ఇందూర్ సొసైటీ చైర్మన్ నజీర్ పాటిల్,రాయికోడ్ మండలం మైనార్టీ అధ్యక్షులు హఫీజ్ పటేల్ మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్,కర్చల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి యూత్ అధ్యక్షులు విదర్శన్ రెడ్డి,మైనార్టీ యువనాయకుడు మక్షుద్ సిద్దయ్య స్వామి మొహమ్మద్ కయ్యూమ్ మైతబ్ సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు రఫిక్,రాజు కురుమ రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ ఎంపీటీసీలు సర్పంచులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు అభిమానులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లి వందనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

మొక్కలు నాటి సంరక్షించాలి..

రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జూన్19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తల్లి వందనం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పని చేయడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ స్కూల్ లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తల్లి వందనం కార్యక్రమంతో మొక్కల పెంపకాన్ని విస్తృతం చేయాలన్నారు. మొక్కల పెంపకంతో పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం రాజేంద్రనగర్ డివిజన్ సమావేశంలో పలు కార్యక్రమాలపై చర్చించారు.ప్రధానంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు




20 జూన్ యోగాడే సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఎల్బీ స్టేడియంలో యోగా కార్యక్రమం జరుగుతుందని,జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ తరపున అగ్రికల్చర్ యూనివర్సిటీ యోగ కార్యక్రమం ఉంటుందన్నారు జూన్ 23న డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ 60 వ బూతులో భాగంగా ప్రతి బూతులో 100 చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొక్క బాల్ రెడ్డి, సత్యనారాయణ ముదిరాజ్ హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,బాబు రావు వాసు రవీంద్ర కోరని క్రాంతి శ్రీకాంత్ రెడ్డి,వనిత రెడ్డి బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి టి.మల్లేష్ రమణ తిరుమలేష్ పద్మావతి వేణు గోపాల్ స్వప్న రెడ్డి కవిత,తుంగ ఇంద్ర రెడ్డి సరితరెడ్డి శశి రాజశేఖ రెడ్డి పవన్ పి.వంశీ యాదగిరి,పవన్ రాజ్,లక్ష్మి నారాయణ పెంటయ్య కిరణ్ జంగయ్య గైనేశ్వర్ వెంకటేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**మందమర్రి,జూన్19(సూర్య రేఖ)** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని మందమర్రి మార్కెట్ సెంటర్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి,తుంగ పిండి విజయ్ వీరన్న మైనారిటీ నాయకులు ఎండీ ఇషాక్,కొక్కుల మధులు పాల్గొని మార్కెట్లో గల చిరు వ్యాపారులకు కేక్ ను పంచి పెట్టారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ..దేశ భవిష్యత్తును మార్చబోయే నాయకుడు,రాబోయే కాలంలో కాబోయే ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు.దేశం కోసం స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఒజ్జ గణేష్ మహేష్ చోటు రాజేష్ కిరణ్ సతీష్ చింటూ పృథ్వీ సంపత్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అడవి భూమి ఆక్రమణలపై ఉక్కు పాదం మోపిన అధికారులు



**కామారెడ్డి,జూన్19(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మలోతు తండా గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో ఆక్రమణకు గురైన 15 ఎకరాల భూమిని అడవి శాఖ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు అటవీ భూమిని అక్రమంగా ఆక్రమించిన వ్యక్తులపై అధికారులు కేసు నమోదు చేశామని తెలిపారు.కొంతకాలంగా ఈ ప్రాంతంలో అడవి భూమి అక్రమాలకు గురవుతుందని అందిన సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఓంకార్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది తనిఖీలు చేపట్టారు.సర్వే అనంతరం 15 ఎకరాల భూమి అక్రమంగా ఆక్రమించాలని గుర్తించారు.వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకుని కొంతకాలు తీయించారా అని తెలిపారు.అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అడవి సంపదను పరిరక్షించడంతో భాగంగా అడవి భూముల అక్రమదారులపై ఉక్కు పాదం మోపుతామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ అధికారులు పృథ్వీ,శ్రీను నాయక్,ఎఫ్ఎస్ఓ ఫారెస్ట్ బీట్ అధికారులు,బేస్ క్యాంపు వాచారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాల థీమ్ సాంగ్ విడుదల




**మందమర్రి,జూన్19(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకొని,తన సేవా ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాల వేడుకలకు సంబంధించి థీమ్ సాంగ్ ను ఆవిష్కరించారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏరియా జీఎం జి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై,థీమ్ సాంగ్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..ఈ థీమ్ సాంగ్ పాఠశాల శ్రద్ధ,సేవా నిబద్ధత, విద్యా పరంపరలపై విద్యార్థులలో గౌరవభావనను పెంపొందించేలా రూపొందించబడిందని తెలిపారు. అనంతరం ఏరియా జీఎం జి దేవేందర్ మాట్లాడుతూ..ఈ థీమ్ సాంగ్ తో సింగరేణి విద్యాసంస్థల లక్ష్యాలు విద్యార్థుల ఆకాంక్షలు,విద్యా మార్గదర్శకత ప్రతి బింబించబడుతున్నాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్,జాయింట్ కార్యదర్శి కే సునీల్ కుమార్,పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్



## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత

యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు.




పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.



## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,